# నానో యూరియా,డిఏపీతో రైతుకు అధిక దిగుబడి

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..



కోరమండల్ వారి మన గ్రోమోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్ , జూలై 28 :** యూరియా, డిఏపీకి బదులుగా నూతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నానో యూరియా, నానో డిఏపీని వాడాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ రైతులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నానో యూరియా, నానో డిఏపీ విక్రయిస్తున్న కౌంటరును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో టెక్నాలజీతో తయారైన యూరియా, డిఏపీని వాడటం వలన రైతులకు ఆర్థిక భారం తగ్గి, మొక్కకు కావలసిన పోషకాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా వరిలో రైతుకు అధిక దిగుబడి లభిస్తుందని, తద్వారా అధిక ఆదాయం లభించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్,

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





## ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డ్ ప్రీమియం చెల్లింపుపై సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,విశాఖపట్నం, జూలై 28:** రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. పత్రికా రంగానికి సేవలందిస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వీటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) విశాఖ యూనిట్ ప్రతినిధులు మంత్రి సత్యప్రసాద్‌ను కలిసిన సందర్భంగా ఈ భరోసా వ్యక్తం చేశారు. జాప్ అధ్యక్షుడు కె.ఎం. కీర్తన్, కార్యదర్శి జేవీకే అప్పలరాజు నేతృత్వంలో ఉన్న ప్రతినిధి బృందం విశాఖ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు.

జర్నలిస్టులకు ఎదురవుతున్న కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రతినిధులు, ముఖ్యంగా కొన్ని విషయాలపై మంత్రికి వివరించారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా పక్కా గృహాల కేటాయించాలని అలాగే ప్రతి సంవత్సరం అక్రిడేషన్ కార్డులు క్రమం తప్పకుండా ఇవ్వాలని, ప్రస్తుతం పాత అక్రిడేషన్లనే కొనసాగించడం వల్ల కొత్తగా అర్హత సాధించిన వారు ఆ అవకాశాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులకు మరియు శాశ్వత అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయులకు పెన్షన్ సదుపాయం కల్పించి రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని,

జర్నలిస్ట్ హెల్త్ కార్డులకు సంబంధించి జర్నలిస్టులు చెల్లించాల్సిన ప్రీమియాన్ని గతంలో మాదిరిగా సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా భరించే ఏర్పాటు చేయాలని ప్రతినిధి బృందం కోరడంతో, స్పందించిన మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ, "జర్నలిస్టులకు మేలు చేయడం మా బాధ్యత. ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం వారి సమస్యలపై అధ్యయనం ప్రారంభించింది. ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టులో కేసు నడుస్తుండటంతో వ్యాఖ్యానించలేను. కానీ మిగతా డిమాండ్లపై త్వరితగతిన చర్యలు తీసుకుంటాం" అన్నారు.

అలాగే అక్రిడేషన్ కార్డుల విషయమై మాట్లాడుతూ, "వచ్చే నెలలో జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరయ్యేలా చూస్తాను. అలాగే హెల్త్ కార్డ్ ప్రీమియాన్ని జిల్లాల సీఎస్ఆర్ నిధుల నుంచి చెల్లించేలా చర్యలు తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాప్ గౌరవ సలహాదారుడు వడ్డాది ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కంచర్ల సందీప్, కార్యదర్శి వైఎస్ఎస్ కుమార్ (సాయి), కోశాధికారి ఎస్.ఎన్. నాయుడు, కార్యవర్గ సభ్యులు కే. జనార్ధన్, వెంకట్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధిపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి

### వినతి పత్రం ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 28 :** పాత జైల్ రోడ్ వద్ద గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని కాలేజీ అభివృ ద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రాన్ని అందజేశారు. కాలేజీలో 1900 మంది విద్యార్థులు ఉండడంవల్ల అదనపు తరగతుల భవనం నిర్మాణం తో పాటు, పీజీ కోర్స్ నిమిత్తం సైన్స్ ల్యాబ్ మరియు ఎక్విప్మెంట్ మరియు త్వరలో కళాశాలలో నిర్వహించే గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే గారితో చర్చించడం జరిగింది. అదేవిధంగా కళాశాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో గాని, సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా గాని అదనపు భవనం నిర్మాణంతోపాటు ల్యాబ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారికి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తానని, త్వరలో కాలేజీ లో పర్యటించి సమస్య తెలుసుకొని,పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల, లెక్చరర్ డాక్టర్ కిరణ్మయి , లెక్చరర్ అరుణ పద్మ , లెక్చరర్ అచ్యుత రావు , మరియు రమేష్ , మురళి పాల్గొన్నారు.

# జి.మాడుగుల మండలం హై స్కూల్ చైర్మన్ అభ్యర్ధనతో మెడికల్ క్యాంపు ఏర్పాటు

పెన్ పవర్ :జి.మాడుగుల మండలం అల్లూరిజిల్లా జులై (28) మండలం హై స్కూల్ చైర్మన్ లకే రామకృష్ణ వినతి స్వీకరించి పీ.హెచ్.సి డాక్టర్ పసుపులేటి నారాయణరావు వెంటనే స్పందించి హైస్కూల్ మెడికల్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు గురించి వివరించి విద్యార్థులకు ప్రథమ చికిత్స నిర్వహించడం జరిగింది అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి హై స్కూల్ చైర్మన్ లకే రామకృష్ణ డాక్టర్ గారికి మెడికల్ సిబ్బంది మా స్కూల్ తరుపున ధన్యవాదములు తెలిపారు జి. మాడుగుల హై స్కూల్ పిల్లలు తల్లిదండ్రులు చైర్మన్ గా ఒక బాధ్యత అప్పగించరన్నారు,%శ్రీ% పిల్లలు యోగ క్షేమలు విద్యార్థుల విద్య భోజనం విషయాలు లో స్కూల్ శుభ్రత పిల్లలు క్రమ శిక్షణ స్కూల్ పర్యటన చేస్తూ మంచి చదువులలో ఉన్నతమైన శిఖరం ఎదగాలని ఇతర విషయాలు పూర్తి స్థాయిలో నా వంతుసహకారం చేస్తున్నాను అని విలేకరులకు తెలిపారుఈ కార్యక్రమం లో పాల్గొన్నావారు జి. మాడుగుల పంచాయతీ పెసా ఉపా అధ్యక్షులు కిముడు,మణికంఠ పాఠశాల సిబ్బంది మరియు ఏ. న్.ఎం సి. హె.చ్ డబ్ల్యు ఆశ వర్కులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రధాన లక్ష్యం



- ప్రకృతి వైపరీత్యాలపై రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి
- రైతు సదస్సులు ఏర్పాట్లు వేగవంతం చేయండి
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,జూలై 28:** వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రధాన లక్ష్యమని,ప్రకృతి వైపరీత్యాలపై రైతులకు ముందుగా సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగ్రి స్టాక్ పై జిల్లా స్థాయి కమిటీ నిర్వహణకు సంబంధించి మార్కెటింగ్,మార్క్ ఫెడ్ , మత్స్య,ఉద్యాన,సెరీకల్చర్, ఇరిగేషన్,ఇన్సూరెన్స్ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో మార్కెటింగ్,మార్క్ ఫెడ్, మత్స్య,ఉద్యాన, సెరీకల్చర్, ఇరిగేషన్, ఇన్సూరెన్స్ శాఖల అధికారులు శాఖా పరంగా చేపడుతున్న టెక్నాలజీ వివరించారు.జిల్లా కలెక్టర్ డ్రోన్, మార్కెటింగ్ విలేజ్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్ భవిష్యత్తులో తీసుకోబోయే టెక్నాలజీ పై ఆరాతీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులపై ఆరాతీశారు. క్రెడిట్ కార్డు ట్రాంజక్షన్స్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.పోర్టబుల్ సెన్సార్ సోయిల్ మిషన్ ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు.రైతుకు అందుబాటులో సులభతరమైన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించాలని, రైతులను తిప్పకుండా మంచి టెక్నాలజీ సౌకర్యాలు అందించేలా చూడాలన్నారు. సంజీవినీ ఎన్జిఓ దేవుళ్ళు మాట్లాడుతూ డేటా బేస్ సరిలేక ఇంకా ఈ క్రాప్ పూర్తి స్థాయిలో జరగటం లేదని అందుకోసం అన్ని శాఖల సమన్వయంతో ఒక ప్రత్యేక డ్రైవ్ చేపడితే మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉందన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ఫీడర్స్ ఉపయోగించితే ఫలితాలు వస్తాయన్నారు.కొత్త కొత్త టెక్నాలజీ ద్వారా అభివృద్ధి ఉందన్నారు.కాఫీ బోర్డు యాప్ లో రిజిస్టర్ అయినవారికి సమయానికి సమాచారం వాయిస్ మెసేజ్ అందించాలన్నారు. మార్కుఫెడ్, ఇన్సూరెన్స్ నిర్వహణలపై సమీక్షించారు. రైతు సదస్సులు నిర్వహణకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధిక స్థాయిలో రైతులు రైతు సదస్సులకు హాజరైయేలా చూడాలన్నారు.ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె.అభిషేక్ గౌడ,చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్,రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి కె. సింహాచలం పాల్గొన్నారు.సమావేశంలో సిపిఓ పివిఎల్ ప్రసాద్, ఉద్యాన అధికారి కె.వి.ప్రకాష్ బాబు,జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్,మత్స్యశాఖ అధికారి పి.శ్రీనివాస రావు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ హితవు..



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూలై 28 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలపై నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు హితవు పలికారు. సమస్య పరిష్కారంతో అర్జీదారులకు మేలు జరిగి సంతృప్తి చెందాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డీ.ఆర్.డి. ఏ పథక సంచాలకులు ఎం.సుధారాణి భాగస్వామ్యమై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 122 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి సమస్యలను సావధానంగా విన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో 48 గం.ల్లోగా పరిష్కరించాలని అన్నారు. అర్జీల పరిష్కారం నాణ్యత కలిగి ఉండాలని ఉద్బోదించారు. ప్రతి కార్యాలయంలో నోడల్ అధికారి ఉండేలా ఆదేశించామని, ఆ దిశగా అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలని తేల్చిచెప్పారు.

**పీజీఆర్ఎస్ కు అందిన అర్జీల వివరాలు..**

గరుగుబిల్లిలో తూర్పు వైపు నివసిస్తున్న ప్రజలు మంచినీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని, చెరువు నీటిపై ఆధారపడి అనేక వ్యాధులకు గురవుతున్నామని,కావున మినీ వాటర్ ట్యాంకును గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతూ జి.పద్మావతి, తదితరులు అర్జీని అందించారు.

కురుపాం మండలం సాకి గ్రామానికి వాటర్ ట్యాంక్, వరద రక్షిత గోడ, సీసీ రోడ్లు లేకపోవడం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున ఈ సమస్యలను పరిష్కరించాలని ఎం.సోమేశ్వరరావు కోరారు.

సాలూరు మండలం అంటివలస, రెమ్మవానివలసలో గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వం వారు సర్వే జరిపించి, పట్టాలు ఇప్పించాలని కోరుతూ సిహెచ్.సుశీల వినతిపత్రం ఇచ్చారు.

గరుగుబిల్లి – ఉద్దవాలు గ్రామంకు సరైన రోడ్డు సదుపాయం లేక 8 గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కావున ఈ సమస్యను పరిష్కరించాలని శంకరరావు, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

పెదఅంకలాం ప్రాజెక్ట్ ద్వారా తక్షణమే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, గత ప్రభుత్వంలో జరిగిన జైకా నిధులు దుర్వినియోగంపై హై లెవెల్ ఎంక్వయిరీ వేసి పూర్తి దర్యాప్తు చేయాలని గేదెల సత్యనారాయణ అర్జీ అందజేశారు.

ఖడ్గవలస గ్రామానికి చెందిన ఒమ్మి సింహాచలం అనారోగ్యం బాగోలేక, పూర్తిగా నడవలేక పోతున్నానని, కావున 3 చక్రాల సైకిలుని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందించారు.

ఎం.సింగపురం పీహెచ్సీలో ఆశ కార్యకర్తగా ఉద్యోగం ఇప్పించాలని పాలకొండ మండలం ఎం.సింగపురంకి చెందిన టి.లక్ష్మి వినతి పత్రం సమర్పించారు.

సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి చెందిన గడసాపు లక్ష్మి తన కుమార్తెకు ప్రభుత్వం వారు మంజూరు చేసిన తల్లికి వందనం పడలేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్రెలలో శిధిల వ్యవస్థలో ఉన్న జిసిసి డిపో స్థానంలో నూతన భవనం నిర్మించాలి

- మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిబాబు డిమాండ్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జర్రెల గ్రామ పంచాయతీ కేంద్రంలో శిధిలావస్థలో ఉన్న జీసీసీ డిపో స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని వైఎస్సార్సీపీ జీకే వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్రెల పంచాయతీ పరిధిలో సుమారు 25 పైచిలుకు గ్రామాలు ఉండగా, వాటి ప్రజలందరికీ ఇక్కడే రేషన్ అందుతుంది. అయితే పంచాయతీ కేంద్రానికి కొన్ని గ్రామాలు 15 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు."గతంలో వైసీపీ ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేసేది. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎండియుల ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థను నిలిపివేయడంతో ప్రజలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శీఘ్రంగా ప్రభుత్వం స్పందించి కొత్త జీసీసీ డిపో నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి" అని గిరి ప్రసాద్ డిమాండ్



చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల కార్యదర్శి పాతూను లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు వంతల రాజారావు, ముచ్చల చిన్నబ్బాయి మరియు జర్రెల పంచాయతీ వైసీపీ నాయకులు స్వామినాథం, సింహచలం, గోపాల్ కృష్ణ, రాజారావు, పాస్టర్ హనోక్ తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేట గిరిజన సంక్షేమ బాలురు 2వ ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి.

- అదనపు తరగతి భవనాలు, మరియు
- డైనింగ్ హాల్ నిర్మించాలి.
- ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన.
- హాస్టల్స్ సర్వేల్లో భాగంగా ఆదివారం స్కూల్ కి వెళ్లి సమస్యలు తెలుకున్నా అఖిల భారత విద్యార్థి సమాఖ్య.
- ఏ ఐ ఎస్ ఎఫ్ బృందం.



**పెన్ పవర్ హుకుంపేట జులై28** హుకుంపేట మండల కేంద్రం లో ఉన్న2వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సమస్యలు పరిష్కరం చేయాలనీ, అదనపు తరగతి భవనం మరియు డైనింగ్ హాల్ నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన చేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ మీడియా తో మాట్లాడుతూ హుకుంపేట మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ భవనాన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కోసం తీసుకున్నారన్నారు. అయితే ఇంటర్మీడియట్, మరియు పాఠశాల విద్యార్థులు ఒకేదగ్గర హాస్టల్స్ ఉండటం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భోజనం చేయడానికి డైనింగ్ హాల్స్ కూడా లేకపోవడం వల్ల అరుబయటలోనే భోజనం చేస్తున్నారన్నారు. స్కూల్ విద్యార్థులకు తరగతి మరియు పడుకోవడానికి ఒకే గది అవ్వడం వల్ల చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారన్నారు. ఇప్పటికైనా ఐ టి డి ఏ పి ఓ, కలెక్టర్, ప్రభుత్వం స్పందించి పాఠశాలను పరిశీలించాలన్నారు. తరగతి గదులు చాలకపోవటం వల్ల అదనపు తరగతి భావనాలను, భోజనం చేయడానికి డైనింగ్ హాల్ లను త్వరగా నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వి. కృష్ణ, సహాయ కార్యదర్శి తనీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగష్టు 2 నుండి ఆకాంక్ష హాట్

- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 28:** సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారో కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 2 నుండి ఆకాంక్ష హాట్ కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడతో కలసి మాట్లాడుతూ యాస్పిరేషన్ జిల్లాగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంపిక కావడం సంతోషంగా ఉందని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.రంపచోడవరం డివిజన్లో గంగవరం, మారేడుబిల్లి, మైలవరం ఒక యాస్పిరేషన్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో హెల్త్ అండ్ న్యూట్రిషన్, వ్యవసాయం, విద్య, మోడల్ స్కూల్, సోషల్ డెవలప్మెంట్ అనే 6 అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నీతి అయోగ్ క్రింద జిల్లాకు రూ: 10కోట్లు ఇన్సెంటివ్ ఇవ్వడం జరిగిందన్నారు. కాఫీ పంట ఇతర ఉద్యాన పంటలను మేడిన్ అరుకుగా బ్రాండ్ తీసుకురావడంతో గిరిజన రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. ప్రత్యేక స్కూల్, టీచర్లు, వాతావరణం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆగష్టు 2వ తేదీన వివిధ శాఖల్లో, వివిధ స్థాయిలో బాగా పనిచేస్తున్న ఉద్యోగులను సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఆగస్టు 2వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆకాంక్ష హాట్ కాఫీ హౌస్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆకాంక్ష హాట్ కి ప్రజలు సందర్శించి ఉత్పత్తులను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు.

# ఆదివాసీ దినోత్సవానికి ఏర్పాట్లు చేసుకోవాలి..



జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 28 :** ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమ వారం క్యాంపు కార్యాలయం నుంచి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, ఐటీడీఏ స్థాయిలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల నిర్వహణకు అనువైన ప్రదేశాలను ముందుగా గుర్తించాలని, గిరిజన సంస్కృతి ప్రతిబింభించేలా వేడుకలు జరగాలని పేర్కొన్నారు. సజావుగా వేడుకలు జరిగేందుకు నిర్వహణ కమిటీలను నియమించుకోవాలని, ఆదివాసీల సాంస్కృతిక, విలువిద్యను ప్రదర్శించేలా ఏర్పాట్లుచేయాలని అన్నారు. అలాగే గిరిజన సంప్రదాయ వస్తువులు, పనిముట్లు, ఇతర సామాగ్రిని ప్రదర్శించేలా ఒక మ్యూజియం,గిరిజన సంప్రదాయ దుస్తులతో ఫోటోలు తీసుకునేలా సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటుచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ద్వారా గిరిజన లబ్ధిదారులకు భూపట్టాలు, ఉపకరణాలు, చెక్కులు వంటివి పంపిణీ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత వేడుకల్లో జరిగిన లోటుపాట్లను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయడానికి ముందస్తు చర్యలు చేపట్టాలని ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారులు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారి ఎ.మురళీధర్, డిఆర్డిఏ, డ్వామా పీడీలుఎం.సుధా రాణి, కె.రామచంద్రరావు, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూన, జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి డి.సత్య నారాయణ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి ఎ.మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం 5 లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలి.





- ఆదివాసి గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ.
- వ్యాధిపై శాశ్వత పరిశోధన కేంద్రం ఏర్పాటు చెయ్యాలీ.

**పెన్ పవర్ హుకుంపేట జూలై 28.** సికిల్ సెల్ తో బాధపడుతున్న వ్యాధి గ్రస్తులందరికీ షరతులు లేకుండా అందరికీ పెన్షన్ అందించాలి మరియు ఉచితంగా రక్తం, మరియు పౌష్టిక ఆహారం అందించాలి. అనిఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర డిమాండ్ చేశారు.

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో మరణించిన
హుకుంపేట ముల్యాపుట్ గ్రామానికి చెందిన బండంగి పావని 18 కుటుంబానికి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర,మహిళ సంఘం జిల్ల కార్యదర్శి ఎస్, హైమావతి, హుకుంపేట మండల కార్యదర్శి టీ.కృష్ణ రావు బృందం పరామర్శించారు.అనంతరం వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ

హుకుంపేట మండలం ములియాపుట్టు గ్రామ నివాసి బండంగి పావని (18) విశాఖ ఉమెన్స్ కాలేజీ లోని ఇంటర్ మీడియాట్ రెండవ సంవత్సరంలో చదువుకుంటూ ఏం,వి,పీ మహిళ గిరిజన సంక్షేమ హాస్టల్ లో ఉండేది సిసిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ తేదీ 27,7,2025 కేజీహేహెచ్ లో మరణించారు. అన్న విషయం అందరికి విదితమే ఈ సందర్భంగా.

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్, హైమావతి ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేటకార్యదర్శి టీ. కృష్ణ రావు మాట్లాడుతూ.

చనిపోయిన పావని కుటుంబానికి 5 లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో ఏజెన్సీలో 2300 మంది బాధపడుతున్నారని అందులో 1300 మందికే మాత్రం పెన్షన్ ఇస్తున్నారని మిగత 1000 మందికి పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ అందించాలని వారు డిమాండ్ చేశారు

ప్రభుత్వం వ్యాధి గ్రస్తులకు ఉచితంగా రక్తం మరియు
పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు వ్యాధి జన్యు సంబంధ పరమైన వ్యాధి కనుక పాడేరు మెడికల్ కాలేజీ అధ్యర్యన్న పరిశోధన కేంద్రం ఏర్పాటు చెయ్యాలనీ వారు డిమాండ్ చేశారు రాష్ట్రంలో అన్ని జిల్లాలకన్నా అల్లూరి సీతారామరాజు జిల్లా లోనే అత్యధికంగా సుమారు 4,30000 మందికి ప్రభుత్వం పరీక్షలు జరిపితే 2300 మందికి సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందినీ ప్రభుత్వం నమోదు చేసినట్టు వారు తెలియజేశారు ప్రభుత్వం తక్షణమే పాడేరు ఏజెన్సీలో శాశ్వత సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణకు ప్రత్యేక పరిశోధన కేంద్రం ఏర్పాటు చెయ్యాలనీ డిమాండ్ చేశారు

# కూటమి ప్రభుత్వం.. ప్రజల ప్రభుత్వం...

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి..





**గుమ్మలక్ష్మీపురం జులై.28.పెన్ పవర్..** కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలంలో దిగువమండ, మల్లుగూడ, ఎగువమండ గ్రామాల్లో సోమవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ శ్రేణులు,గ్రామస్తులు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే.పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం.పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు.ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం,మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం,ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం,మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం.కానీ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచరు పోస్టు భర్తీ చేసిన పాపాన పోలేదు.చంద్రబాబు అన్న క్యాంటీన్ తో పేదల ఆకలి తీర్చితే జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్ రద్దుచేసి పేదల కడుపు కొట్టారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు,స్థానిక సర్పంచ్ హైమావతి,నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, బిజెపి ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి,కిల్లక శాంతకుమార్,కడ్రక అప్పలస్వామి,తాడంగి రామారావు,బిజెపి జనరల్ సెక్రెటరీ నిమ్మక భాస్కర్ రావు,యూనిట్ ఇన్చార్జ్ చిన్న,బూత్ కన్వీనర్ లింగరాజు,దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**28 వ వార్డులో భూగర్భ డ్రైనేజీ పనులకు నగర మేయర్ శంకుస్థాపన**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జులై 28 :** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివా సరావు పేర్కొన్నారు . సోమవారం ఆయన జీవీఎంసీ 3వ జోన్ 28వ వార్డు పరిధిలోని రామ్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ మర మ్మత్తులు, నిర్మాణ పనులకు తూర్పు నియోజ కవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నాయక త్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాభి వృద్ధే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరి చేందుకు జీవీఎంసీ అన్ని చర్యలు చేపడు తుందని తెలిపారు. 28వ వార్డులో జీవీఎంసీ నిధులతో రామ్ నగర్ లోని నెహ్రూ నగర్ సచివాలయం, దుర్గా మల్లేశ్వరి గుడి తదితర ప్రాంతాలలో సుమారు రూ. 39.72 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులు, నూతనంగా నిర్మించేందుకు శాసనసభ్యులతో కలిసి భూమి పూజ చేసామన్నారు.అనంతరం తూర్పు నియోజ కవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించి అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నారని, ముఖ్యంగా నగరం లో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, కాలువలు, పారిశుధ్యం, భూగర్భ మురుగునీటి వ్యవస్థ మొదలై నవి అభివృద్ధి చేస్తే విశాఖకు అధిక శాతం పెట్టు బడి వస్తుంది అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 28వ వార్డులో సుమారు రూ.40 లక్షలు జీవీఎం సీ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులు మేయర్ తో కలిసి భూమి పూజ చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు నక్కా కనకరాజు, అన్నపూర్ణ, పల్లా దుర్గ, శ్యామల, ఉరుకూటి పైడిరాజు, ఢిల్లేశ్వరి, జీవీఎంసీ సహాయక ఇంజనీరు విల్సన్, వార్డు సచివాలయం



కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న




- జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 174 వినతులు.
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 28** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం లో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 174 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జీవీఎంసీ కమీషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 174 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరిం చడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 19, 3వ జోన్ కు 28, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 30, 6వ జోనుకు 45, 8వ జోన్ కు 15, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 26 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఢ% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 17, ప్రజారోగ్య విభాగమునకు 12, పట్టణ ప్రణాళిక విభాగమునకు 84, ఇంజినీరింగు విభాగమునకు 47, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 174 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమీషనరు మాట్లాడు తూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిప తులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదుల ను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమ యంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యా దులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరిం చాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, కె.శ్రీనివాసరావు, గోవిందరావు, సంపత్ కుమార్, కృష్ణారావు, డిడిహెచ్ ఎం. దామోదర రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు డి. లక్ష్మి, పి.ప్రసన్న వాణి, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, సివిఓ డాక్టర్ ఎన్. కిషోర్, డీసీపీలు హరిదాసు, రామ్మోహన్, ఏసీపీ లు తిరుపతిరావు, రామలింగేశ్వర రెడ్డి, వెంకటరావు, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎస్టేట్ ఆఫీసరు పి.సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార అభివృద్ధికి బి.ఎన్.ఐ బహుళ ప్రయోజనకారి



**గాజువాక పెన్ పవర్ జూలై 28**

వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి బిఎన్ఐ ఉపయోగపడుతుంది..

ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్ సంస్థ బిఎన్ఐ విశాఖ జిల్లా,గాజువాక నాతయ్యపాలెంలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించింది.సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేవీటి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు విశాఖ పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సుమారు 250 మంది దిగ్గజ వ్యాపార వేత్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 850 మంది సభ్యులతో కూడిన ఈ సంస్థలో ఒకరికొకరు సూచనలు ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా సభ్యుల వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు.ఇందులో కొత్త పరిచయాలను ఏర్పరచుకోవడానికి,ఆయా పరిశ్రమలో నైపుణ్యం గల వ్యక్తులతో కలిసి పనిచేయడానికి అవకాశాన్ని పొందడానికి ఇది ఒక బలమైన నెట్‌వర్కింగ్ వేదికను అందిస్తుందన్నారు.వివిధ పరిశ్రమల నుండి వచ్చిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకునే గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని చెప్పారు.కార్యక్రమంలో ఏఎంటిజెడ్ ప్రతినిధి రోహిత్,ఆటోనగర్ ఐలా అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్,మాజీ అధ్యక్షుడు ఏకే బాలాజీ,బిఎన్ఐ ప్రతినిధులు చెరుకు కిరణ్,వంకాయల ఉదయ్,హర్షవర్ధన్, బాలగంగాధర్,రాజేష్,విద్యాసాగర్,జిఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## జ్వరాలు రాకుండా చర్యలు చేపట్టిన ఎంపిడిఓ, సెక్రటరీ మోహన్




**చోడవరం పెన్ పవర్( జూలై 28:**చోడవరం మండలం శేమునాపల్లి గ్రామంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో సెక్రటరీ మోహన్ గ్రామంలో మురుగు నిటీ కాలువలు తనిఖీ చేసి పారిశుద్ధి కార్మికులు ద్వారా శుభ్రంచేసి వొచ్చినా వెస్ట్ ను జేసీబీ ద్వారా ట్రాక్టర్స్ కి వేసి దూరంగా డంప్ చేశారు అలాగే ఊర్లో ఉన్న కిరాణా షాప్స్ దగ్గరకు వెల్లీ కాళీ డ్రింక్ బొటల్ లో వర్షపు నేరుగా నిలువ ఉండకూడదు అని జాగర్త పరచి వర్షల వళ్ళ వచ్చే వ్యాధులు కోసం చెప్పారు.ఈ కార్యక్రమం లో దాడి. రమేష్, వెంకట అప్పారావు, ఎక్స్ సర్పంచ్ జయప్రకాష్, సర్పంచ్ బోగేష్, నూకరాజు. దాడి. కోటి.యల్లపు. రమేష్, శరగడం రాము తదితరులు పాల్గున్నారు

## టిడిపి సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జిగా శ్రీరామ మూర్తి



**చోడవరం పెన్ పవర్ జూలై 28** :చోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా బుచ్చయ్య పేట మండలం వడ్డాదికి చెందిన టిడిపి యువజన విభాగం నాయకుడు శిరిగిరిశెట్టి శ్రీరామ మూర్తి నియమితులయ్యారు. సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమితులైన శ్రీరామమ్మూర్తిని సోమవారం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వడ్డాది టిడిపి సీనియర్ నాయకులు గిరి బుచ్చయ్యపేట మండల టిడిపి సీనియర్ నాయకులు అప్పలనాయుడు అభినందించారు.

కూటమి ప్రభుత్వంపై వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలు ఫేక్ ప్రచారాలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సూచించారు ప్రతిపక్షంలో టిడిపి ఉన్న సమయంలో శ్రీరామమ్మూర్తి తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ అభినందించారు. నూతనంగా సోషల్ మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు చేపడుతున్న శ్రీరామ మూర్తి ఈ పదవిని మరింత చక్కగా నిర్వహించి తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## కూటమి ప్రభుత్వానికి సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్ళు :పల్లా



**గాజువాక: పెన్ పవర్,జూలై 28:**కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ రావు తెలిపారు. జీవీఎంసీ 73వ వార్డు లో సుమారు 3 కోట్ల 36 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అయన రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమ ప్రాధాన్యత తో కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తోందని అన్నారు. వార్డు పరిధి గొంతినవాని పాలెం వద్ద ఆదర్శ్ క్రీడా మైదానానికి వెళ్లే రహదారి సమస్య ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉందని స్థానిక ప్రజలు గత ఎన్నికల ప్రచార సమయంలో తన దృష్టికి తేవడంతో తక్షణమే అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, వార్డులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని పల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ,గాజువాక తెలుగుయువత అధ్యక్షుడు బలగ బాలు నాయుడు వార్డు వైస్ ప్రెసిడెంట్ కురందాస్ కృష్ణ , సీనియర్ నాయకులూ మొల్లి ప్రకాష్, పంచదార్ల ఉగ్రం ,పచ్చికోరు అప్పారావు , పోలాకి మహేష్ , పంచదార్ల పెంట్రావు ,అజయ్ కుమార్ , గార గోపి , పీర్ బాబా , నాగిరెడ్డి నరసింహులు , పంపన శ్రీను , కొలగాని శ్రీను , లక్ష్మి నారాయణ , బొట్టా సీతారాం ,శివ , సోమి నాయుడు , రమేష్, కిశోర్ ,దున్న లక్ష్మి నారాయణ , గాంధీ , మహిళా నాయకులూ రాణి , జ్యోతి , సత్య ప్రియా , ఈశ్వరి సంతోషి ,పూర్ణిమ కూటమి నాయకులూ బీజేపీ నూకరాజు , బీజేపీ వార్డు అధ్యక్షులు వెంకట రమణ , జనసేన వార్డు అధ్యక్షుడు రౌతు గోవింద్ , గొంతిన చిరంజీవి , గొంతినవాని పాలెం , సనత్ నగర్ , వుడా కాలనీ గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం:ఎమ్మెల్యే పల్లా




**గాజువాక: పెన్ పవర్ జూలై 28**

గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి అన్ని విధాలా నష్టపోయిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం జీవీఎంసీ 73 వ వార్డు పైడిమాంబ కోలనీలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దోచుకోవడం,దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగిందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొచ్చేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్తే వైసీపీలోని కొందరు సైకోలు దిగ్గజ కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.టీసీఎస్,గూగుల్,కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తుంటే, వాటిని అడ్డుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.పిల్ల సైకోల దుష్ప్రచారం శ్రుతి మించుతోందని అన్నారు.తమ కుంభకోణాల భాగోతాలను కప్పిపుచ్చుకోవడం కోసం వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం చేపట్టారని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా వీళ్ల బుద్ధి మారడం లేదని,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి-సంక్షేమం చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు.వార్డు అధ్యక్షుడు సింగూరు అనంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్,వార్డు ఇన్ఛార్జ్ బలగా బాలు నాయుడు,నంబారు దేముడు,ముత్యాలమ్మ,నమ్మి సింహాద్రి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్లో పారిశుద్ధి కార్మికులకి 16 వేల వేతనం చెల్లించాలి....

- సిఐటియూ డిమాండ్..



**చోడవరం పెన్ పవర్ జూలై 28:**ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్ధ్య కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జి ఓ 138 ప్రకారం పిఎఫ్ ఈఎస్ఐ కటింగ్ ఫోను 16,000 జీతం ఇవ్వాలని బకాయి జీతాలు చెల్లించాలని సిఐటియు చోడవరం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం రోగాల నడుమ ఆసుపత్రిని శుభ్రం చేస్తూ తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పనిచేస్తున్న ఈ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని 9000 నుండి 10000 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ఇప్పటికే రెండు నెలలు జీతంబాలు ఉన్నాయని కాంట్రాక్టర్ పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని కార్మికులు పోరాటం ఫలితంగా ప్రభుత్వం జీవ ఇచ్చిందని ఈ జీవో ప్రకారం 16,000 జీతం ఇవ్వాలని ఇవన్నీ ఎక్కడ అమలు కావడం లేదని కావున వెంటనే అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు....

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి "ఛలో విజయవాడ"

సీలేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 28:** రాష్ట్ర విద్యుత్ సంస్థలలో గత ముప్పై సంవత్సరాలకు పైగా పని చేస్తూ, ఇప్పటికీ భద్రమైన భవిష్యత్‌కు నోచుకోని సుమారు 26,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

వచ్చే నెల ఆగస్టు 7న విజయవాడలో నిర్వహించనున్న "ఛలో విజయవాడ" కార్యక్రమానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సోమవారం అప్పర్ సీలేరు ఏపీ జెన్కో సివిల్ డివిజన్ వన్ కార్యాలయం వద్ద సీలేరు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు బి. లక్ష్మణరావు, కార్యదర్శి టి. విష్ణుకుమార్ మీడియాతో మాట్లాడుతూ, "విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన హక్కుల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ ఉద్యమంలో అల్లూరి జిల్లా కాంట్రాక్ట్ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.వారు పేర్కొన్న ముఖ్యమైన డిమాండ్లు ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ భేషరతుగా పర్మినెంట్ చేయాలి.2022 పిఆర్‌సి ప్రకారం వేతన సవరణలు, ఏరియర్స్ ఒకేసారి చెల్లించాలి.రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.20 లక్షలు ఇవ్వాలి. అన్లిమిటెడ్ హెల్త్ కార్డ్, రూ.1 కోటి ప్రమాద భీమా కల్పించాలి.తెలంగాణలో మాదిరిగా కనీస వేతనం రూ.46,000గా చెల్లించాలి. ఏపీ జెన్కో సీలేరు హాస్పిటల్‌లో ఉచిత వైద్యం, వసతి కల్పించాలి.సీవిల్ డివిజన్ వన్ %ఢ% మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రాల్లో పీస్ రేటు కార్మికులను మ్యాన్ పవర్‌గా గుర్తించాలి.ఖాళీగా ఉన్న పోస్టులు స్థానిక నిరుద్యోగులతో పారదర్శకంగా భర్తీ చేయాలి.తాము చేస్తున్న బాధ్యతాయుతమైన సేవలకు సరైన గుర్తింపు లభించకపోవడం తీవ్రంగా బాధించేదిగా ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ, విద్యుత్ యాజమాన్యాలు మానవతా దృక్పథంతో స్పందించకపోతే, ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే. సుబ్బారావు, వై. రాము, పీలా వెంకటరమణ, పాంగి జాన్ బాబు, సప్పా సాయి, డిస్ట్రిబ్యూషన్ బాబా, ఎస్కే వల్లి, వినోద్ కుమార్, వనముల రాము తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపధ్యంలో అల్లూరి జిల్లాలో పోలీసుల హై అలర్ట్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూలై 28:** మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలను దృష్టిలో ఉంచుకుని, జూలై 28వ తేదీ నుంచి వచ్చే నెల ఆగస్టు 3వ తేదీ వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు విభాగం హై అలర్ట్ అయ్యారు. మావోయిస్టు కార్యకలాపాలు చోటు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్లు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలను చెక్ చేస్తున్నారు.అనుమానాస్పద వ్యక్తిపై క్షుణ్ణంగా పరిశీలన జరుపుతున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఏరియా డామినేషన్ చర్యలతో పాటు, గ్రామాల్లో మావోయిస్టు అనుచరులపై ప్రత్యేక దృష్టి సారించారు.అదేవిధంగా, ఆదివాసీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మావోయిస్టులకు సహకరించకండని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఆశ్రమ పాఠశాలల్లో డిప్యూటీ వార్డెన్ పోస్టులకు పోటీ పడుతున్న సబ్జెక్టు ఉపాధ్యాయులు

**అనంత గిరి జులై 28. పెన్ పవర్** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో డిప్యూటీ వార్డెన్ పోస్టులకు పోటీ పడుతున్న సబ్జెక్ట్ ఉపాధ్యాయులు, అరకులోయ, అనంతగిరి, డుంబ్రి గూడ మండలాల పరిధి ఆశ్రమ పాఠశాల ల్లో గత ఏడాది డిప్యూటీ వార్డెన్లు గా బాధ్యతలు నిర్వహించిన ఉపాధ్యాయుల పదవి కాలం జులై 31తో ముగుస్తుండటంతో నూతన డిప్యూటీ వార్డెన్లు గా బాధ్యతలు నిర్వహించేందుకు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో గట్టిగా మంతనాలు నిర్వహించి డిప్యూటీ వార్డెన్ బాధ్యతలు చేజిక్కించుకునేందుకు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఆసక్తి కనబరుస్తున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు ఎంతైనా ఖర్చు చేసేందుకు ముందుకు వస్తున్నారని వినికిడి, అందుకు నిదర్శనం డుంబ్రిగుడ, అరకు లోయ మండలాల్లో జరుగుతున్నట్లు ఊపాద్యాయులు చెవులు కొరుకునే పరిస్థితి, డిప్యూటీ వార్డెన్లుగా బాధ్యతలు నిర్వహిస్తే వారి సబ్జెక్ట్ ఎవరు చెబుతారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్న ప్రశ్నిస్తున్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు డిప్యూటీ వార్డున్లు గా బాధ్యతలు నిర్వహించడంతో గత మూడు సంవత్సరాల నుంచి పది ఉత్తీర్ణశాతం 90శాతం డీలా పడ్డాదని, ఆశ్రమ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్లుగా పిఈటీలకు అప్పగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు. ప్రధానంగా డిప్యూటీ వార్డున్లు గా బాధ్యతలు నిర్వహించే ఉపాధ్యాయులు మెనూ సక్రమంగా అమలు చేయరని, చేతి వాటం అధికం గా నిర్వహిస్తారని, దీన్ని గమనించి ఆయా పాఠశాలల్లో విదులు నిర్వహించే పీఈటీలకే బాధ్యతలు అప్పగించాలని, లేదంటే హాస్టల్ వెల్ఫేర్ అధికారులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా అధికారులకు కోరుతున్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిపై సమీక్షా సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 28:** గూడెం కొత్తవీధి మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో మహేష్‌తో కలిసి అన్ని పంచాయతీల సెక్రటరీలతో గ్రామాభివృద్ధి కార్యాచరణలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా పి4 సర్వే మార్గదర్శకాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, అలాగే తల్లికి వందనం పథకం కింద పెండింగ్ ఉన్న కేసుల్లో కేవైసీ పూర్తి చేయడం గురించి వివరించారు. ఇకపై ప్రతి నెల 5వ తేదీన "మనమిత్ర" ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో పుట్టినతేది ధృవీకరణ పత్రం (బర్త్ సర్టిఫికెట్) లేని చిన్నారుల వివరాలు సేకరించి, సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో సెక్రటరీలు ఆధార్ నమోదుకు సహకరించాలని సూచించారు. అలాగే, పింఛన్ల పంపిణీ పక్కాగా జరగాలని, ఈ-శ్రమ కార్డుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. గృహ నిర్మాణం (హౌసింగ్) గ్రౌండింగ్ పనులు వేగంగా చేపట్టాలని, లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా ప్రతి కార్యాచరణపై స్పష్టతనిస్తూ, గ్రామాభివృద్ధి పట్ల అధికారుల బాధ్యతను మరింత పెంచేలా ముందడుగు వేశారు. అన్ని పంచాయతీల కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 15 ఫిర్యాదులు





**వేపగుంట, పెన్ పవర్, జూలై 28 :** జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 15 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో ఎంక్వయిరీ చేసి, నివేదికను అందించాలని అధికారులకు జెడ్సి సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 7, యుజిడికి 3, రెవెన్యూకి 1, ఈ ఈ 1, వాటర్ సప్లై ఏఈకి 2, ఎలక్ట్రికల్ ఏఈకి 1 వచ్చాయి. ఫిర్యదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ 8 వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# టీడిపి నేత సుభాష్ మృతి పార్టీకి తీరనిలోటు





- టీడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ.
- సుభాష్ పార్థీవదేహాన్ని నివాళులర్పించిన వివిధ పార్టీల రాజకీయ నాయకులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 28.** మండలంలో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గెమ్మిలి సుభాష్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, పాడేరు డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి, టిడిపి శ్రేణులు గ్రామంలో చేరుకుని సుభాష్ పార్థివ దేహాన్ని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టిడిపి నాయకుడు మరణం పార్టీ తీరని లోటని, మంచి నాయకుని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, పార్టీ కొరకు ఎంతో కష్టపడ్డారని, ఆయన అనారోగ్యంతో మృతి చెందటం ఎంతో బాదేస్తుందన్నారు. కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడొద్దని, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మృతుని కుటుంబానికి టిడిపి అధ్యక్షురాలు సన్యాసమ్మ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ అరబిరు జగబంధు, వైసిపి నాయకులు కాంతరి సురేష్, రామమూర్తి, సిపిఎం నాయకులు కొర్రా త్రినాథ్, ఎంఎం శ్రీను, గాసిరం దొర, బీఎస్పీ నాయకులు మాధవరావు, బిజెపి నాయకులు లక్ష్మణ్ లు, మృతుడు సుభాష్ పార్థివ దేహాన్ని నివాళులు అర్పించారు. సుభాష్ మరణంతో కడుతుల గ్రామం శోకసంద్రంలో మునిగిపోయాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ అంతిమ వీడ్కోలు కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, వనబసింగి సర్పంచ్ లక్ష్మణ్, టిడిపి నాయకుడు గడ్డంగి రామ్మూర్తి, కిలో బలరం, కిరసాని లైకొన్, చిన్ని బాబు, కిషోర్, రామారావు, సరిహద్దు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 45 ఫిర్యాదులు స్వీకరణ

### సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు





**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 28 :** స్థానిక అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 45 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు 30, కుటుంబ కలహాలు 5, మోసాలకు సంబంధించిన ఫిర్యాదు 1, ఇతర విభాగాలకు చెందినవి 4గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యతని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపిస్తూ న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీల్లో 22 కేజీల గంజాయి పట్టివేత

ఇద్దరు ముద్దాయిలను రిమాండ్ కి తరలింపు



**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 28 :** పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో తనిఖీ చేయగా 22 కేజీల గంజాయి పట్టుబడింది. వివరాల్లోకి వెళ్తే గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడుకు గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నదని సమాచారం అందిన నేపథ్యంలో జూలై 27 ఆదివారం తన సిబ్బందితో కలిసి, నార్త్ సింహాచలం, రైల్వే క్వార్టర్స్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళలు, 1.రాధికా సేతి, 2 మృత్యులమ్మ హండాల ఇద్దరు వద్ద రెండు సూట్కేసులు ఉండగా, అవి తనిఖీ చేయగా అందులో మొత్తం 22 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి, వెంటనే వారిని అదుపులోకి తీసుకుని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదాంతరం గోపాలపట్నం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్.వి. ప్రభాకర్ కి అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి, రిమాండ్ కోసం, న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు తెలియజేశారు.

## డ్రోన్ కెమెరాలతో బహిరంగ మద్యం సేవించితే గుర్తింపు



- కేసుల నమోదు చేస్తాం
- సీఐ ఎం.వినోద్ బాబు

**చింతపల్లి పెన్ పవర్ జూలై 28 :-** చింతపల్లి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ అల్లర్లు సృష్టించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని చింతపల్లి సీఐ ఎం.వినోద్ బాబు హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. బహిరంగంగా మద్యం తాగుతూ, సీసాలు పగలగొట్టి వాతావరణాన్ని కలుషితం చేస్తున్న తాగుబోతులపై డ్రోన్ కెమెరాల సాయంతో గుర్తింపు చర్యలు చేపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు అసౌకర్యం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై వాహనాలను నిర్దిష్ట ప్రాంతాల్లోనే నిలిపివేయాలని సూచించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీసు శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూలై 28 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## ఆర్టీసీ నైట్ సర్వీసులు తాత్కాలిక రద్దు

- మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో నిర్ణయం




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 28:** విశాఖపట్నం నుంచి గూడెం కొత్తవీధి మండలంలోని సీలేరు మీదుగా భద్రాచలం వరకు నడిచే ఆర్టీసీ నైట్ సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసినట్టు ఆర్టీసీ అధికారులు సోమవారం ప్రకటించారు. మావోయిస్టు వారోత్సవాలు జూలై 28వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో భద్రతాపరమైన చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే, పగటి పూట నడిచే బస్సులు యథావిధిగా కొనసాగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి, తమ ప్రయాణ ప్రణాళికలను ముందుగానే సర్దుబాటు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## నిర్లక్ష్య ట్రాక్టర్‌కి యువకుడి బలి

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు.







**చింతపల్లి పెన్ పవర్ జూలై 28 :-** చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కృష్ణాపురం గ్రామానికి చెందిన కేపారీ అముడు (26), కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయతీ పిడితమామిడి గ్రామానికి చెందిన సుర్ల గంగరాజు (18) ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం గ్రామానికి ప్రయాణిస్తుండగా, రహదారిపై నిలిచివున్న ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి గాయపడిన వారిని చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న కేపారీ అముడు పరిస్థితి విషమించడంతో వైద్యులు అతన్ని మృతిగా ప్రకటించారు. గంగరాజుకు చికిత్స అందించి వైద్యులు మందులు వాడాలని సూచించి ఇంటికి పంపించారు. కేపారీ అముడికి గతేడాది వివాహం చేసుకున్న విషయం తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహానికి ఆసుపత్రిలో పంచనామా నిర్వహించిన పోలీసులు, అనంతరం కుటుంబానికి అప్పగించారు. ఈ ఘటనపై చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎం.వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జీవీఎంసీ జోన్ 2 కార్యాలయంలో పిజిఆర్ఎస్ విశేష స్పందన

- ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి అధికారులను ఆదేశించిన:
- జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 28:** ప్రజా సమస్యల ప్రజా వేదికకు విశేష స్పందన. జీవీఎంసీ జోన్ 2 మధురవాడ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కు భారీగా తరలివచ్చిన ఫిర్యాదు దారులు. పిజిఆర్ఎస్ లోవచ్చిన ప్రతి సమస్యను నిర్ణీత కడువులో సమస్యను పరిష్కరించాలని అధికారులను జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఆర్టిస్ట్ అత్యంత ప్రతిష్టాత్మక చేపట్టిన పి జి ఆర్ ఎస్ కు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పి ఫోర్ సర్వేను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి వివిధ విభాగాల అధికారులు సచివాలయ సిబ్బంది ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# ఏపీ పునర్నిర్మాణం దిశగా కొత్త పుంతలు తొక్కుతుంటే పిల్ల సైకోల విష ప్రచారం స్మృతి మించుతోంది

- రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను
- అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు
- దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారు
- ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడంలేదు
- నీచరాకీయాలు, అబద్ధాలతో వైరమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారు
- ఇలాంటి రాక్షస మూకలీ, సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలి
- అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుంది
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 28 :**దెయ్యాల్లా వైసీపీ సైకో మూకలు అడు గడుగు నా అడ్డుపడేందుకు కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మరాడంలేదు. నీచ రాజకీ యాలు, అబద్దాలతో ఏదో రకంగా ప్రజల మధ్య వైరమ్యాలను సృష్టించేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి రాక్షస మనస్తత్వం కలిగిన సైకో దె య్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలి. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రభుత్వం త్రికరణశుద్ధిగా ముందు కు వెళ్తుంది. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమ లు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచే స్తున్నారు. విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏమి తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధి పై చీకటి రాజకీయం చేస్తున్నారు. ఒక్క పరిశ్రమ కూడా తేకుండా.ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధి కి అడ్డదూలంగా పడి పిచ్చి పిచ్చి వాగులు వాగు తున్నారు. నాటి వైసీపీ పాలనలో “ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుం ది” అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికి తెలుసు.అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరచి.నేడు పగిలిన గుడ్డునుండి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తుంది.నేడు చంద్రబాబు కృషితో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి కొస్తుండగా.వాటిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇది రాష్ట్రానికి పరిశ్ర మలు రాకుండా.. చేస్తున్న కుట్రలో భాగమే. వాస్తవాలను వక్రీకరించడం ఈ కోడిగుడ్డు నేతకు వృత్తిగా మారింది. “99 పైసలకు భూములు ఇచ్చారన్నది నిజమైతే నేను రాజీనామా చేస్తా” అని లోకేష్ ప్రకటించగా,జగన్ దానికి సమాధా నం చెప్పే ధైర్యం లేక మౌనం వహించాడు. ఇప్పుడూ అదే అంశాన్ని మళ్లీ లాగడం అంటే ప్రజల మేధస్సును అవమానించడమే. ఇప్పటికే 9 ఎస్ఐపిబి సమావేశాల్లో దాదాపు ?10 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారయ్యాయి. వీటి ద్వారా 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు సృష్టించేం దుకు సన్నాహాలు జరుగుతున్నాయి.. ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని కలిగించే దిశగా చంద్రబాబు,లోకేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ఇది వైసీపీ నేతల అసహనానికి గల అసలైన కారణం.ప్రతిపక్ష నేతల ఆరోపణల వెనుక ప్రజల మనోభావాలే గాక, పెట్టుబడుల మీద నమ్మకా న్ని దెబ్బతీయాలన్న కుట్ర స్పష్టంగా కనిపిస్తోం ది. “లిక్కర్ స్కాం”, “సిలికాన్ స్కాం”, “సాండ్స్ స్కాం” వంటి వేల కోట్ల అవినీతి బయట పడ టంతో దారి డైవర్ట్ చేసేందుకు.చంద్రబాబు సింగపూర్ పర్యటనపై అనవసర విమర్శలు చేస్తున్నారు. ఇక్కడి నేత నాడు ఐటీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించినవి హాట్ ఫుడ్ షాపులే. అలాంటి నేతలు నేడు పరిశ్రమలపై మాట్లాడటమే శోచనీయం. చంద్ర బాబు నాయుడు దేశానికి గౌరవంగా నిలిచే టెక్ సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి చేస్తు న్నారు. వైసీపీ బ్యాచ్ మాత్రం చీప్ కమెంట్లతో న్యూస్‌లో కనిపించాలనే తహతహలతో ప్రవర్తిస్తున్నారు.వాస్తవాల్ని వక్రీకరించి రాజకీయ లాభం కోసం వైసీపీ నేతలు దిగజారి మాట్లాడు తున్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడేది వాస్తవాలు కాదు. తప్పులు ముడి పెట్టి మాట్లాడటమే ఆయనకు తెలిసింది. ఎవరి మీదైనా ఎక్కడైనా ఇష్టంవచ్చినట్టు ఆరోపణలు చేయడమే రాజకీయం అనుకుంటున్నాడు. ఊర్సా కంపెనీ విషయం చూస్తే ఇది మరింత స్పష్టంగా అర్థం అవుతుంది. ఉర్సా కు ఇచ్చిన భూమి మార్కెట్ రేటుకే ఇచ్చారు. ఈ కంపెనీ అత్యాధునిక డేటా సెంటర్స్ ఏర్పాటు లో పేరుపొందిన సంస్థ. ఆ సంస్థ వ్యవస్థాపకులో కొక్కరు ఒక్కొక్క దిగ్గజాలు. వాళ్లే మీడియా ముందుకు వచ్చి తమ ప్లాన్ వివరించారు. ఆ విషయం పై ఐటీ మంత్రి లోకేష్ అనేకసార్లు స్పష్టం చేశారు. “99 పైసలకు భూమి ఇచ్చామనే మీ ఆరోపణ నిజమైతే%% నేనే రాజీనామా చేస్తా” అన్నారు. జగన్ నుంచి ఒక్క రిప్లై రాలేదు. ఎందుకంటే ఆరోపణే అబద్దం కాబట్టి. అమర్ మాత్రం అదే అంశాన్ని మళ్లీమళ్లీ మాట్లాడుతూ తనను ప్రజలే ఛీ కొట్టేలా వ్యవహరిస్తున్నాడు..

నేడు చంద్రబాబు ఏం చేస్తున్నారో అందరూ కళ్లారా చూస్తున్నారు. రోజులో కనీసం 18 గంటలు ఆయన రాష్ట్ర అభివృద్ధికి పాటుప డుతూ నిరంతరం పనిచేస్తున్నారు. సింగపూర్ వంటి దేశాల్లో పెట్టుబడుల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాం లో బహుళ జాతి సంస్థలు భయంతో రాష్ట్రం నుంచి వెళ్ళిపోయాయి. వాటాల కోసం బెదిరింపులు చేశారు. అపోలో టైర్స్ నుంచి హెచ్ ఎస్ బి సి వరకు, చివరకు లులూ... అందరినీ పారిపోయేలా చేశారు. ఇప్పుడు మళ్లీ అదే కంపెనీలను తిరిగి రప్పించేందుకు చంద్రబా బు, లోకేష్ లు పనిచేస్తున్నారు. ఇప్పటికే జరిగిన దాదాపు 9 ఎస్ఐపిబి సమావేశాల్లో 10 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు ఐదు లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చేందుకు అవసరమైన ఒప్పందాలు కుదిరాయి. ఒప్పందాల దశ దాటి అవి త్వరలోనే గ్రౌండ్ అయ్యే కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి ఉంది. ఇవి జరిగితే మీకు మాట్లాడే అవకాశం కూడా ఉండదు. అందుకే ఇప్పుడే అరుస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళుతోంది. త్వరలోనే పరిశ్రమలు కనిపిస్తాయి. ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడులు రావడం మొదలవుతుంది. అప్పుడు వీరికి మాట్లాడే అవకాశం ఉండదు.

చేసిన స్కామ్ లను కప్పెంట్టేందుకు వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కాం 3500 కోట్లు. సాండ్స్ స్కాం 2000 కోట్లు. సిలికాన్ స్కాం 1200 కోట్లు.ఈ డబ్బులన్నీ ఏం అయ్యాయో ఇప్పుడు సిట్ విచారణలో బయటపడుతున్నది. దుబాయ్‌లో మీ పార్టీ నేతలు డెన్ లలో దాచినట్టు ఆధారా లతో వస్తున్నాయి. నిజాలు బయట పడుతుం డటంతో.బొబ్బట్లు, అప్పడాల మంత్రి నిస్సిగ్గుగా నిజాలు తొక్కిపెట్టి మాట్లాడుతన్నాడు. ఎప్పటి కైనా నిజమే నిలబడుతుందని ఆపార్టీ నేతలు తెలుసుకుంటే మంచిది. వాస్తవాలను కపెట్టాల నుకోవడం సముద్రాన్ని పిడికిటిలో బిగించాలన్న మూర?త్వమే అవుతుందని వైసీపీ నేతలు అర్థం చేసుకుంటే మంచిది అని పల్లా హెచ్చరించారు.

## నిర్మాణ నాణ్యత లో ఎలాంటి రాజీ వద్దని గడువు లోగా బృహత్ ప్రణాళిక రహదారులు పూర్తి చేయాలి



- ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులు పరిష్కరించేం దుకు చొరవ చూపాలి
- వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 28 :**బృహత్ ప్రణాళిక ప్రకారం భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం. వి ప్రణవ్ గోపాల్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఏ కార్యాలయం సమావేశమందిరంలో రహదారుల నిర్మాణ పనులపై సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు మాస్టర్ ప్లాన్ అనుగుణంగా ఇప్పటి కొన్ని పనులు చేప ట్టగా మిగిలిన రహదార్ల పనులను త్వరలోనే ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణ నాణ్యత లో ఎలాంటి రాజీ వద్దని ఆదేశించారు. అనంతరం సమావేశ మందిరంలో జరిగిన ప్రజా దర్బార్ కి పలువురు బాధితులు మాస్టర్ ప్లాన్ పై పలు వినతులు సమర్పించారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు, కమిషనర్ కె ఎస్ విశ్వనా ధన్ స్వయంగా బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకోని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులను, వినతులను సత్వరమే పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



లి పరిశ్రమలకి లే అవుట్లను నిర్మించాలని, సబ్బవరం కోడూరు లను అనుసంధానించే బృహత్ ప్రణాళిక రహదార్లను నిర్మించాలని పలువురు తమ వినతులు సమర్పించారు

మెట్రో రైలు ప్రాజెక్ట్ వివరాలను వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు.ప్రజా దర్బార్ కి మొత్తం 10 వినతులు రాగా వాటిలో ప్లానింగ్ -6, పరిపాలన-2, ఇంజనీరింగ్ -2 విభాగాలకు సంబంధించిన వినతులు వచ్చాయి. జాయింట్ కమిషనర్ కె రమేశ్, కార్యదర్శి మురళీ కృష్ణ, సి పి ఓ శ్రీ శిల్ప, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక క్లాప్ మిత్రులా ఆకలి కేకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 28:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని వివిధ పంచాయతీలలో స్వచ్ఛ సంకల్పానికి కృషి చేస్తున్న క్రాప్ మిత్రులకు సక్రమంగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వివిధ పంచాయతీలలో క్లాప్ మిత్రులకు 9 నుండి 19 నెలల వరకు కొంతమందికి జీతాలు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయటానికి విశేష కృషి చేస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధానంగా క్లాప్ మిత్రాలదే ప్రధానమైన భూమిక. అటువంటి క్లాప్ మిత్రాల ఆకలి కేకలు పట్టించుకునే నాధుడే లేరా! మండలంలో క్రాప్ మిత్రాల జీతాల కొరకు పలువురు సర్పంచులను వివరణ కోరగా తమ పంచాయితీలకు 15 ఫైనాన్స్ డబ్బులు జమ కాకపోవటంతో క్లాప్ మిత్రులకు జీతాలు ఇవ్వడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి జీతాలు మంజూరు చేయాలని క్లాప్ మిత్రాలు కోరుతున్నారు.

## మండల కేంద్రంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణమూర్తి.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 28.** మండల కేంద్రంలో గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు పేరుకుపోయిన చెత్తా చెదారులను ఆది, సోమ రెండు రోజులు పంచాయితీ కార్యదర్శి సింహాచలం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలంలో భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్య పనులో భాగంగా మండల కేంద్రంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఆదివారం, సోమవారం రెండు రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించమన్నారు. మండల డిప్యూటీ అధికారి వి చిన్నాన్న పంచాయతీ కార్యదర్శులు ఎల్ సింహాచలం, టి సూర్యనారాయణ లు ప్రత్యేక పర్యవేక్షణలో గ్రామం మొత్తం స్పెషల్ డ్రైవ్ చేపట్టి పేరుకుపోయిన చెత్తా చెదారులను ప్రోక్లెన్ సహాయంతో చెత్తను పారిశుద్ధ కార్మికులతో ట్రాక్టర్ లో లోడ్ చేసి డంపింగ్ యార్డుకు తరలించమన్నారు. మండల కేంద్రంలో వ్యాపారస్తులు చెత్తాచెదారాలు బయటకి పారబోయకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేసుకుని చెత్త అక్కడే పడ వేయాలని ఎక్కడపడితే అక్కడ పారబోస్తే జరిమానా తో పాటు చర్యలు తప్పవన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కూటమి ప్రభుత్వం ఆదేశాలతో ప్లాస్టిక్ కవర్లు ప్రభుత్వం నిషేధించిందని వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని పంచాయతీ కార్యదర్శి సింహాచలం మైక్ ల ద్వారా మండల కేంద్రంలో ప్రచారం చేశారన్నారు. ప్లాస్టిక్ కవర్లు వ్యాపారస్తులు క్రయ విక్రయాలు చేస్తే మొదటిసారిగా 2500 జరిమానా విధిస్తామని ప్రకటన చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంటికి ఉపయోగించిన వ్యర్థాలను, వ్యాపార దుకాణంలో ఉపయోగించిన చెత్తను రోడ్డు మీద పారవేయకుండా ఒక ప్రక్కగా ఉంచిన యెడల పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది వచ్చి తీసుకు వెళ్తారని తెలిపారు. స్థానిక దుకాణా దారులు అందరూ వారి షాపు ముందర ప్రత్యేక డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని నిబంధనలు ఉల్లంఘించిన షాపు యజమానులకు జరిమానలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. మండల కేంద్రముతో పాటు మండల పరిధిలో కుళ్ళిన, శుభ్రత లేని నిల్వ ఉన్న మాంసమును విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుభాష్ చంద్ర, పారిశుద్ధ్య కార్మికులు లైకోన్, నింది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు





- **రిజిస్ట్రేషన్ ప్రక్రియలోనే ఆస్తి పన్నుల పేరు మార్పు**
- **ఆస్తి పన్నుల పేరు మార్పు ఆటోమేటిక్ గా జరిపే అవకాశాన్ని**
- **ఆగస్టు 1 నుంచి ప్రక్రియ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రారంభం**
- **జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 28** : రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఆస్తులు రిజిస్ట్రేషన్ జరిగే ప్రక్రియలోనే ఆస్తి పన్నుల పేరు మార్పు జరిపే విధానాన్ని ప్రజల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యా లయంలోని సమావేశ మందిరంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే ఇకపై ఆస్తి పన్నులు పేరు మార్పు జరిగే విధి విధానాలపై రిజిస్ట్రేషన్ %ఓ% స్టాంప్స్ డిఐజి జి. బాలకృష్ణ, జీవీఎంసీ డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు, లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో భూములు, భవనములు , అపార్ట్మెంట్లు కొనుగోలు ప్రక్రియలో భాగంగా ఇకపై సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోని జీవీఎంసీ అసెస్మెం ట్ కలిగిన ఆస్తులకు ఆస్తి పన్నుల పేరు మార్పు ఆటోమేటిక్ గా జరిపే అవకాశాన్ని ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కల్పించిందని ఆయన అన్నారు. సంబంధిత ఆస్తులు రిజిస్ట్రేషన్ జరిగిన అనంతరం ఇకపై జీవీఎంసీ కార్యాలయానికి రాకుండానే ఎటువంటి దరఖాస్తు, దస్తావేజులు ఇవ్వకుండానే ఇంటి పన్నుల పేరు మార్పు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ ప్రక్రియ ఆగస్టు 1, 2025 నుండి జీవీఎంసీ పరిధిలో అమలవు తుందన్నారు. ఆస్తులు కొనుగోలు సమయంలో కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్ సమయంలోనే సంబంధిత సబ్ - రిజిస్టర్ కార్యాలయంలో ఆస్తి పన్ను పేరు మార్పుకు సంబంధించి జీవీఎంసీ కి చెల్లించవలసిన మ్యుటేషన్ చార్జీలు చెల్లించ వలసి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే జీవీఎంసీ రికార్డులలో ఆటోమేటిక్ గా ఆస్తి యజమాని పేరున ఆస్తి పన్ను పేరు మా ర్పు జరుగుతుందన్నారు. అసెస్మెంట్ నెంబర్ కలిగి రిజిస్ట్రేషన్ జరిగిన ఆస్తులకు, ప్లాట్లకు ఈ విధానం వర్తిస్తుందన్నారు. ఈ విధానం ద్వారా నగర ప్రజలు అత్యంత విలువైన సమయం ఆదాతో పాటు జీవీఎంసీ లేదా జోనల్ కార్యాల యాల వద్దకు వెళ్లవలసిన అవసరం ఉండదని, కావున నగర ప్రజలు ఈ అద్భుత సౌలభ్యం గమనించేలా జీవీఎంసీ రెవెన్యూ విభాగం , రిజిస్ట్రేషన్ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు అందరికీ అవగాహన కల్పించాలని అదనపు కమిషనర్ తెలిపారు. అనంతరం రిజిస్ట్రేషన్ %ఓ% స్టాంప్స్ డిఐజి జి. బాలకృ ష్ణ ,డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస రావు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయా ల్లో జరగబోయే రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఆస్తిపన్నుల పేర్లు మార్పు జరిగే ప్రక్రియపై రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చిన వారికి, అలాగే జీవీఎంసీ పరిధిలో గల ఆస్తి పన్నుదా రులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రక్రియ పై అవగాహన కల్పించాలని సబ్ రిజిస్ట్రర్లకు , జీవీఎంసీ రెవెన్యూ అధికారులకు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర రావు, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు జివిఎంసి రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీవీఎంసీ పరిధిలోని సబ్ - రిజిస్ట్రర్లు తదితరులు పాల్గొన్నారు.

# 13 వ వార్డు వైఎస్ఆర్సీపీ బాబు సూరిటీ- మోసం గ్యారంటీ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 28:**13 వ వార్డులో వైఎస్ఆర్సిపి వ్యవస్థాపకులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా అధ్యక్షులు కే కే రాజు సూచనల మేరకు జీవీఎంసీ 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో, ఆరిలోవ, ఎ ఎస్ ర్ నగరలో బాబు సూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొని గడప గడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి, కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసం,ఇచ్చిన హామీలను అమలు పరుస్తామని మోసం చేసి అధికారంలోకి ఎలా వచ్చారో, సూపర్ సిక్స్ హామీలు ప్రజలను ఏ విధంగా మోసం చేశారో తెలియజేస్తూ పార్టీ తీరును ఎండగట్టారు.

కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి శ్రీనివాస్.సత్యాల సాగరిక, వానపల్లి ఈశ్వరరావు, దుర్గారావు,ప్రసంగి వాసు, కాకర గోవిందు,పాండ్రంగి శ్రీను,సురేష్,పాండ్రంకి బంగార్రాజు,విమల,కొండమ్మ, మేరీ,లక్ష్మి,దేవి,పుణ్యవతి, భవాని, బేబీ, లక్ష్మి మరియు వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాలు అధ్యక్షులు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పాసింజరు ట్రెయిన్ లోని అన్ని భోగీల్లో ఆకస్మిక తనిఖీలు

- గంజాయి రవాణ నియంత్రణే లక్ష్యంగా ట్రెయిన్లో ఆకస్మిక తనిఖీలు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జూలై 28** :రైళ్ళలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా జూలై 27న కోరాపుట్ – విశాఖపట్నం ట్రెయిన్లో లోకల్ పోలీసు, జి.ఆర్.పి., ఈగల్, ఆర్.పి.ఎఫ్ పోలీసులు మరియు డాగ్ స్క్వాడ్తో సంయుక్తంగా బృందాలను ఏర్పాటు చేసి, ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 28న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – రాష్ట్ర డిజిపి ఆదేశాలతో గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు ఈగల్, లోకల్ పోలీసు, గవర్నమెంట్ రైల్వే పోలీసు, డాగ్ స్క్వాడ్ మరియు రైల్వే ప్రొటక్షన్ పోలీసులతో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి, కోరాపుట్ – విశాఖపట్నం పాసింజరు ట్రెయిన్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నా రు. గంజాయి ప్రధానంగా ఒడిస్సా రాష్ట్రం నుండి ట్రెయిన్స్ ద్వారా ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణ అవుతుందన్న సమాచారం తో ప్రత్యేకంగా ట్రెయిన్స్ ను లక్ష్యంగా చేసుకొని తనిఖీలు చేపట్టామన్నారు. ఈ బృందం బొబ్బిలి రైల్వే స్టేషనులో కోరాపుట్ – విశాఖపట్నం పాసింజరులో కొత్తవలస వరకు ప్రయాణించి, బృందాలుగా ఏర్పడి అన్ని భోగీల్లోను కుణ్ణంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి, అధికారులకు ప్రయాణికులతో వ్యవహరించాల్సిన తీరు గురించి ముందుగా వివరించి, వారు నిర్వర్తించే విధులు గురించి దిశా నిర్ధేశం చేసారు. పాసిం జరు ట్రెయిన్ లోని అన్ని భోగిల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, బ్యాగులను, లగేజ్, సూట్ కేసులను నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. తనిఖీలో ఎటువంటి గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలు లభించలేదన్నారు. ఈగల్ టీమ్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజున వివిధ ట్రెయిన్స్ లో తనిఖీలు చేపట్టామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగం గురించి టోల్ ఫ్రీ నంబరు 1972కు సమాచారాన్ని అందించాల ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో ఆంధ్ర ఎస్ఐ సీతారం, జిఆర్పి ఎస్ఐ బాలాజీరావు, ఆర్.పి.ఎఫ్. ఎస్ఐ డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు 30మంది పోలీసు అధికారులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో ముమ్మర తనిఖీలు





- **అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ**
- **ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ, సిఆర్పిఎఫ్ పోలీసులు**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 28.** మావోయిస్టులు వారోత్సవాలు నేపథ్యంలో మండల కేంద్రంలో వాహనాలను ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ, సిఆర్పిఎఫ్ బాలగాలు తెలిపారు. నేటి నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టులు వారోత్సవాలు నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలో వాహనాలకు క్షుణంగా పరిశీలన చేసి అనుమానితులను వివరాలు సేకరించి విడిచిపెట్టారు. స్థానిక ఎస్సైజె రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం.. మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనియ ఘటనలు జరగకుండా ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నమన్నారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతం నుండి రాకపోకలు చేసే వాహనాలను పరిశీలన చేసి వాహనాలకు రికార్డులు పరిశీలించి విడిచి పెట్టమన్నారు. ఏఓబి నైట్ బస్సు సర్వీసులు నిలిపివేశారు. వాహన తనిఖీల్లో స్థానిక పోలీస్ శాఖ సిబ్బందితో సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

# ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దు

- **విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన**
- **విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 28** :ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని మంత్రి గొట్టిపాటి ఆదేశం పారిశ్రామిక,వ్యాపార సంస్థలకు మాత్రమే స్మార్ట్ మీటర్లు,వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించే ది లేదని మరోసారి స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి స్మార్ట్ మీటర్లపై సోషల్ మీడియాలో కొందరు లేనిపోని అపోహాలు సృష్టిస్తున్నారు

స్మార్ట్ మీటర్ల పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం

గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ముందు చెక్ మీటర్లతో ప్రజల సందేహాలు నివృతి చేయాలన్న మంత్రి గొట్టిపాటి ప్రజలకు ఆమోదం లేనిదే ఏ విషయం మీద కూడా ముందుకు వెళ్లేది లేదని స్పష్టం చేసి మంత్రి గొట్టిపాటి విద్యుత్ సరఫరా లో అవరోధాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి డిమాండ్ కు తగినట్లు విద్యుత్ సరఫరా ఉందని మంత్రి గొట్టిపాటికి వివరించిన విద్యుత్ అధికారులు

వ్యవసాయానికి ఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల్లో 9 గంటల నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపిన అధికారులు

ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని అధికా రులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం, ఆర్.డీ.ఎస్. ఎస్ పనులను వేగవంతం చేయాలని సీఎండీ పృథ్వీతేజను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి



ఆర్.డీ.ఎస్.ఎస్ పనులు త్వరతగతిన పూర్తి చేసేందుకు స్థానిక కాంట్రాక్టర్ల సాయం తీసుకో వాలని మంత్రి సూచన ఆర్.డీ.ఎస్.ఎస్ పనులు తొలిదశ పూర్తి అయితే కానీ రెండో దశకు నిధులు కోరలేమని అధికారులకు స్పష్టం చేసి మంత్రి గొట్టిపాటి పీఎం సూర్యఘర్ పై కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలి ప్రతీ నియోజక వర్గంలో 10 వేల పీఎం సూర్యఘు ర్ కనెక్షన్లు అందించాలని ఆదేశం.

# రాష్ట్ర ప్రభుత్వ ఆకస్మిక సహాయ నిధి క్రింద 5 లక్షల చెక్కును అందజేసిన కలెక్టర్ విజయ క్రిష్ణన్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జూలై 28** :రావికమతం మండలం గుమ్మలపాడు గ్రామానికి చెందిన మామిడి అర్జున విశాఖపట్నం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తూ సెప్టెంబర్ 12 2023 న మరణించారు. వారి కుటుంబం జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్ హెచ్ ఆర్ సి ) నికి ఆర్థిక సహాయ కోసం అర్జీ సమర్పిం చిన సందర్బంగా ఎన్ హెచ్ ఆర్ సి వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిరాదరణకు గురైన లబ్ధిదారులు భార్య మామిడి రమణమ్మ, కుమార్తె మామిడి మౌనిక దేవి లకు రాష్ట్ర ప్రభుత్వ ఆకస్మిక సహాయ నిధి క్రింద 5 లక్షల చెక్కును సోమవారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, కలెక్టరేట్ మేజిస్ట్రియల్ విభాగ పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడుతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

# ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి

- **చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**
- **విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూలై 28** :విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జూలై 28, సోమవారం నాడు నిర్వహించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లా డి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదే శించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ గారు 44 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదా లకు సంబంధించినవి 10, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసాలకు పాల్పడినట్లు 4,

ఇతర అంశాలకు సంబంధించినవి 26 ఫిర్యాదు లు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందు కు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసు కున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లాపోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లులూ సంస్థతో చంద్రబాబుది అవినీతి బంధం

- కారుచౌకగా రూ.వేల కోట్ల భూముల అప్పగింత
- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫైర్
- తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు
- విశాఖ, విజయవాడలో రూ. కోట్ల విలువైన భూకేటాయింపులు
- 99 ఏళ్ల లీజు, చదరపు అడుగు రూపాయిన్నరకే ఇవ్వడం వెనుక భారీ అవినీతి
- భూకేటాయింపులను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది
- భూ కేటాయింపుల జీవోను తక్షణం వెనక్కి తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్

**తాడేపల్లి: పెన్ పవర్,** లులూ కంపెనీతో సీఎం చంద్రబాబుకు ఉన్నది అవినీతి బంధం అని మాజీ ఎమ్మెల్సీ మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ విశాఖతో పాటు విజయవాడలో కూడా రూ.వేల కోట్ల విలువైన భూములను లులూ సంస్థకు కట్టబెట్టేందుకు చంద్రబాబు చూపుతున్న ప్రేమ వెనుక భారీ అవినీతి దాగి ఉందని అన్నారు. ప్రభుత్వ భూములను ఇంత దారుణంగా ప్రైవేటు వ్యక్తుల పరం చేస్తున్న చంద్రబాబు ప్రజా వ్యతిరేకతను చవిచూడక తప్పదని హెచ్చరించారు. లులూ సంస్థకు చేసిన భూకేటాయింపులను వెనక్కి తీసుకోవాలి, దీనిపై జారీ చేసిన జీఓలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**ఇంకా ఆయనేమన్నారంటే...**

లులూ గ్రూప్‌నకు దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కట్టబెట్టడం దారుణం. లులూ గ్రూప్ మీద చంద్రబాబుకి ఎందుకింత వల్లమాలిన ప్రేమో చెప్పాలి. విశాఖ, విజయవాడలో లులూ సంస్థకి భూములు కేటాయింపులను భారీ అవినీతి వ్యవహారంగా చూడాలి. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ జనవరి 17న సీఎం చంద్రబాబు కి ఒక లేఖ రాసిన వెంటనే భూముల కేటాయింపులకు కూటమి ప్రభుత్వం చకచకా చర్యలు తీసుకుంది. ఆ సంస్థ నుంచి కనీసం రిక్వెస్ట్ ప్రపోజల్ రాకుండానే విశాఖలో వాల్తేరు హార్బర్‌పార్కు వద్ద ఆర్కే బీచ్ ఎదురుగా ఉన్న అత్యంత ఖరీదైన 13.74 ఎకరాలు 99 సంవత్సరాలకు లీజుకిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బహిరంగ మార్కెట్‌లో ఎకరం రూ.150 కోట్లు ఖరీదు చేసే భూమిని ఈ ప్రభుత్వం చదరపు అడుగు కేవలం రూపాయిన్నరకే కట్టబెట్టడాన్ని వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. అత్యంత ఖరీదైన 13.74 ఎకరాలు భూ కేటాయింపు వలన ప్రభుత్వానికి ఏకంగా రూ.2,100 కోట్ల నష్టం వాటిల్లుతుంది. మొదటి మూడేళ్లు ఎటువంటి లీజు లేకుండా నిర్మాణం పూర్తయిన తర్వాత నుంచి లీజు వసూలు చేస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పైగా 3.30 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవచ్చని చెబుతున్నారు. 99 ఏళ్లపాటు సుదీర్ఘకాలం లీజుకివ్వడంతోపాటు లులుకి చేకూర్చిన ప్రయోజనాలను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. రాష్ట్రానికి నష్టం జరిగే ఈ చర్యను వైయస్ఆర్‌సీపీ సహించదు. రాష్ట్ర సంపదను తన వారికి అడ్డగోలుగా దోచిపెట్టడానికి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుని తీరుతాం.

**విజయవాడలో లులూకి 4.15 ఎకరాలు**

విశాఖలోనే కాకుండా విజయవాడ నడిబొడ్డున బందరు రోడ్డులో పాత బస్టాండుగా పిలిచే గవర్నరుపేట డిపోకు చెందిన 4.15 ఎకరాల భూమిని లులూ చేతిలో పెట్టింది. కేవలం రూ.156 కోట్ల పెట్టుబడితో 2.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ౦3 విధానంలో ఈ షాపింగ్ మాల్‌ను లులు అభివృద్ధి చేయనుంది. ఇందుకుగాను 99 సంవత్సరాల కాల పరిమితికి లీజు విధానంలో ఈ భూమిని లులుకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. రూ.156 కోట్ల పెట్టుబడి కోసం ఏకంగా రూ.600 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టేసింది. విశాఖ, విజయవాడలో విలువైన భూములు లులు గ్రూపునకి చదరపు అడుగు రూ. 1.50కే కేటాయించిన కారణంగా ప్రభుత్వానికి ఏకంగా రూ. 3 వేల కోట్ల నష్టం వాటిల్లుతోంది. ఒక పద్ధతి ప్రకారం లులూ సంస్థకి మేలు చేయాలన్న లక్ష్యంతోనే భూకేటాయింపులు చేశారు. భారీ లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతోనే 99 ఏళ్లపాటు సుదీర్ఘకాలం లీజుకివ్వడం, మూడేళ్ల పాటు అద్దె మినహాయింపులు, 3.30 లక్షల చదరపు అడుగులు విక్రయించుకునే వెసులుబాటు తదితర నిర్ణయాల వెనుక భారీ అవినీతి దాగి ఉందన్నది వైయస్ఆర్‌సీపీ భావిస్తోంది. భారీ రద్దీగా ఉండే బందర్ రోడ్డు ప్రాంతంలో లులూ మాల్ తీసుకురావడం వల్ల ట్రాఫిక్ కి తీవ్రమైన అంతరాయం ఏర్పడుతుంది. పైగా తీవ్రమైన నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సిపోయి ఆర్టీసీ స్థలాలను తన వారికి అప్పనంగా కట్టబెట్టడం దారుణమైన చర్య. విజయవాడ నగర ప్రజలు, ఆర్టీసీ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. జీవోను వెనక్కి తీసుకోవాలి.

## సంక్షేమ హాస్టళ్లను సర్వనాశనం చేస్తున్న కూటమి సర్కార్

- మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం
- రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ
- విద్యార్థుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం
- వసతి గృహాల్లో విద్యార్థులకు నాసిరకం ఆహారం
- మెరుగైన మెనూకు మంగళం
- నరకానికి నకళ్లుగా వసతి గృహాలు
- మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఫైర్

**రాజమహేంద్రవరం:పెన్ పవర్,** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనలో సంక్షేమ వసతిగృహాలు నరకానికి నకళ్ళుగా మారాయన మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ తూర్పు గోదావరిజిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసమర్థత కారణంగా హాస్టల్ విద్యార్థులకు కనీసం మంచి ఆహారం కూడా అందడం లేదని, కలుషిత ఆహారంతో విద్యార్థులు ఆసుపత్రిపాలవుతున్నారని ధ్వజమెత్తారు. వైయస్ జగన్ పాలనలో విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన సంస్కరణలను కక్షసాధింపులో భాగంగా నిర్వీర్యం చేశారని, పేద విద్యార్థుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా ఫెయిలైంది. గడిచిన వారం రోజులుగా పేపర్ల నిండా సంక్షేమ హాస్టళ్లలో సరైన వసతులు లేక పిల్లలు పడే అగచాట్ల గురించి రాస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా ఉండటం లేదు. సాక్షాత్తు హెూంమంత్రి అనిత స్వయంగా హాస్టల్‌ను సందర్శించి అక్కడ భోజనం తిని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. భోజనానికి వాడుతున్న రేషన్ బియ్యం బాలేదని చెప్పిన తర్వాత కూడా ప్రభుత్వంలో చలనం లేదు. సంక్షేమ హాస్టళ్లలో పిల్లలు కింద పడుకోవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పిల్లలకు నీళ్ల పప్పు, ఉడికీ ఉడకని అన్నం పెడుతున్నారు. పిల్లలు కప్పుకోవడానికి దుప్పట్లు సరఫరా చేయడం లేదు. విద్యార్థులు వాడుకునేందుకు బాత్రూంలు, మరుగుదొడ్లు ఉండటం లేదు. హాస్టల్ పరిసరాలు మురుగునీటితో నిండి అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. దోమలతో అనారోగ్యం పాలవుతున్నా పరిసరాల పరిశుభ్రతకు కనీస చర్యలు తీసుకోవడం లేదు. దోమ తెరలు ఇవ్వడం లేదు. వర్షాలతో పిల్లలు రోగాలబారిన పడుతుంటే ఎక్కడా సంరక్షణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వెనుకబడిన వర్గాలకు చెందిన పేద పిల్లల బాగోగులు, సంక్షేమం గురించి ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్ష వైయస్ఆర్‌సీపీ ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం తట్టుకోలేకపోతోంది.

**వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో హాస్టళ్ళపై ప్రత్యేక దృష్టి:**

రాష్ట్రంలో దాదాపు 3,700 సంక్షేమ హాస్టళ్లున్నాయి. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో నాడు-నేడు ద్వారా సంక్షేమ హాస్టళ్లను బాగు చేయాలని సంకల్పించారు. మా హయాంలో గురుకులాల్లో చదివే విద్యార్థులకు మంచి భోజనంతోపాటు సరైన వసతులు కల్పించిన కారణంగా 99 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. గతంలో మా ప్రభుత్వం అమలు చేసిన నాడు-నేడు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పక్కన పెట్టేసింది. పౌష్టికాహారం అందించే గోరుముద్ద లాంటి కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేసింది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లను అస్సలు పట్టించుకోవడం మానేసింది.

**అవినీతి ఊబిలో మునిగిపోయిన కూటమి:**

మంత్రి పదవి కోసం టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. తన వయసును, అనుభవాన్ని పక్కనపెట్టి మంత్రి పదవి కోసం 'నరుకుతాను, ఉరితీయాలని' మాట్లాడటం సబబేనా.? తన నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలపై చంద్రబాబుని నిలదీయాలి.

# పి జిఆర్.ఎస్.కు 297 అర్జీలు





- అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని
- అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవాలి కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 28 :** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎ స్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతం గా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరిం చాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారుల ను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తు ల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లా డాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖా స్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 297 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికా రి జి.రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పథక సంచాలకులు శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పంచాయతీ అధికారి ఈ.సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో భూపందేరంలో భారీ అవినీతి

- కారుచౌకగా బినామీలకు ఖరీదైన భూముల దారాదత్తం
- సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆగ్రహం
- పలాస వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు సీదిరి అప్పలరాజు
- లులూ సంస్థతో చంద్రబాబు లాలూచీ
- విశాఖ, విజయవాడల్లో రూ.వేల కోట్ల భూముల అప్పగింత
- రియల్ ఎస్టేట్ కంపెనీలకు చౌకగా ప్రభుత్వ భూముల విక్రయం
- ప్రభుత్వ ఆస్తులను అడ్డంగా దోచుకుంటున్న చంద్రబాబు
- మండిపడ్డ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు




**పలాస: పెన్ పవర్,** దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూములను సీఎం చంద్రబాబు అవినీతి దాహంతో తన బినామీలకు భూపందేరం చేస్తున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. పలాసలో పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ భూకేటాయింపుల్లో భారీగా అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. లులూ కంపెనీతో చంద్రబాబుకు ఉన్న లాలూచీ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో మొట్టమొదటి సారిగా రియల్ ఎస్టేట్ కంపెనీలకు చౌకగా భూములను ఇస్తున్న ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే..

కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ప్రజల ఆస్తులను తన సొంత మనుషులకు, బినామీలకు పప్పు బెల్లాల్లా పంచిపెడుతున్నారు. చంద్రబాబు సింగపూర్‌కు వెళ్ళేముందు మాట్లాడుతూ విజయవాడలో లులూ మాల్‌కు స్థలం కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు విశాఖలో నగరం నడిబొడ్డున అత్యంత ఖరీదైన భూమిని లూలూ మాల్‌కు కట్టబెట్టారు. వారం రోజులకు ముందు విశాఖలో ఐటీ స్పేస్ కోసం సత్వా డైవలపర్స్, కపిల్ సంస్థకు దాదాపు ముప్పై ఎకరాలు, ఎఎన్ఎస్ఆర్ అనే సంస్థకు కొంత భూమిని కేటాయించారు. ఎస్ఐపీబీలో అనుమతులు ఇస్తూ, భూకేటాయింపులు చేస్తూ జీఓలు జారీ చేస్తున్నారు. రాష్ట్రానికి కొత్త కంపెనీలు తీసుకువస్తామంటూ చేస్తున్న ప్రయత్నాల్లో తెరవెనుక బాగోతంలా ఈ భూకేటాయింపులు నిలుస్తున్నాయి.

**లులూ సంస్థతో చీకటి ఒప్పందాలు**

రాష్ట్రంలో లులూ గ్రూప్ విశాఖ, విజయవాడల్లో షాపింగ్ మాల్‌లను ఏర్పాటు చేస్తుంది. దీనిలో ఎన్నివేల ఉద్యోగాలు వస్తాయి? అక్కడ పనిచేసే వారికి లక్షల్లో జీతాలు వస్తాయా? ఇలాంటి సంస్థకు 13 ఎకరాలను ఏడాదికి 99 పైసలకు లీజుకు కట్టబెట్టారు. ఈ ప్రాంతంలో ఎకరం భూమి రూ.150 కోట్లు రేటు పలుకుతోంది. అంటే దాదాపు రూ.2000 కోట్లకు పైగా విలువైన భూమిని లులూ మాల్‌కు అప్పగిస్తున్నారు. నగరం నడిబొడ్డునే ఈ మాల్ ఉండాలా? నగరం శివార్లలో ఏర్పాటు చేస్తే, దానికి వినియోగదారులు వెళ్ళరా? ఈ పదమూడు ఎకరాల్లో 22 లక్షల ఎస్ఎఫ్టీ బిల్డింగ్‌ను నిర్మించవచ్చు. ఇప్పుడు అక్కడ ఒక ఎస్ఎఫ్‌టీ రూ.14వేలు పలుకుతోంది. అంటే సుమారుగా మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ.3100 కోట్లు అవుతుంది. లులూ మాల్ వారు ఎంత గొప్పగా కట్టినా బిల్డింగ్ వ్యయం రూ.1000 కోట్లు మించదు. దీనిని బట్టి ప్రభుత్వానికి వచ్చే నష్టం దాదాపు రూ.2100 కోట్లు. ఇలా మాల్ పెడతామంటూ ప్రభుత్వానికి లులూ సంస్థ కనీసం ఆర్ఎఫ్‌సీ కూడా పంపలేదు. జనవరిలో చంద్రబాబును కలిసి లెటర్ పెట్టగానే ఆఘమేఘాల మీద ఈ భూమిని లీజ్‌కు ఇచ్చేశారు. అలాగే విజయవాడలోని కీలకమైన ప్రాంతంలో ఉన్న రూ.600 కోట్ల విలువైన నాలుగున్నర ఎకరాలను కూడా లులూ మాల్‌కు 99 ఏళ్ళకు ఇచ్చేందుకు సిద్దమయ్యారు. ఈ భూమిలో దాదాపు ఏడు లక్షల ఎస్ఎఫ్‌టీలతో నిర్మాణం చేయవచ్చు. విజయవాడలో ఈ రోజు ఒక ఎస్ఎఫ్‌టీ రూ.12000 ఉంది. ఆ లెక్కన చూసినా రూ.840 కోట్లు ప్రాజెక్ట్ వ్యయం అవుతుంది. ఈ భూమిలో లులూ సంస్థ నిర్మాణానికి చేసే వ్యక్తం రూ.150 కోట్లు మాత్రమే. అంటే దాదాపు ప్రభుత్వానికి రూ.600 కోట్లకు పైగా నష్టం. పెట్టుబడుల కంటే నాలుగు రెట్లు అదనంగా ఎవరైనా భూములను ఇస్తారా? చంద్రబాబు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు.

**ఇచ్చుకో... పుచ్చుకో... పేరుతో అవినీతి**

ఇంత బాధ్యతారాహిత్యామ? ఇంత బరితెగింపా? ప్రజల సొత్తును ఇలా ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తారా? చంద్రబాబు ఎక్కడికి వెళ్ళినా మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని చాలా ఖరాఖండిగా చెబుతున్నారు. సుపరిపాలన పేరుతో తెలుగుదేశం నేతలు ప్రజల్లోకి వెళుతుంటే, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బాబు ష్యూరిటీ... మోసం గ్యారెంటీ.. పేరుతో మేం ప్రజల్లోకి వెళుతుంటే పెద్ద ఎత్తున వైయస్ఆర్‌సీపీకి ప్రజల నుంచి ఆదరణ లభిస్తోంది. ఏడాది కాలంలోనే 90 మంది ఎమ్మెల్యేలపైన పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉన్నట్లుగా సర్వేల్లో వెల్లడవుతోంది. ఇంత ప్రజావ్యతిరేకతను కూడా లెక్కచేయకుండా ముందుకు వెడుతున్నారంటే గత ఎన్నికల్లో మాదిరిగా ఈవీఎంల మేనేజ్‌మెంట్‌పై ఆశలు పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. అందుకే విలువైన ప్రభుత్వ భూములను కూడా ఎటువంటి జంకు లేకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేస్తున్నారు. ఇందులో ఇచ్చుకో... పుచ్చుకో... అనే పద్దతుల్లో డబ్బు చేతులు మారుతోంది.

**ఊరు, పేరు లేని ఉర్సా కంపెనీకీ ఇలాగే కేటాయింపులు**

గతంలో ఉర్సా క్లస్టర్స్ అనే ఊరుపేరు లేని కంపెనీకి అత్యంత ఖరీదైన భూములను అప్పగించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో నారా లోకేష్ అమెరికాకు వెళ్ళిన సందర్భంలో ఉర్సా ప్రమోటర్లను కలిశారు. వారు ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌కు వచ్చి ఒక కంపెనీని రిజిస్టర్ చేశారు. తరువాత నెల రోజుల్లోనే ఉర్సాకు ఏప్రిల్ నెలలోనే 99 పైసలకు ఎకరం కట్టబెట్టేశారు. కనీస ఆర్థిక సామర్థ్యం లేని ఆ సంస్థకు వేల కోట్ల రూపాయల విలువైన భూములను ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనికి ముందు టీసీఎస్, కాగ్నిజెంట్ కంపెనీలకి 99 పైసలకే భూములను ఇచ్చారు. ఈ కంపెనీతో ఒప్పందంలో ఆ సంస్థలు 2029 తరువాత నుంచి ఉద్యోగాలను కల్పిస్తారు. వైయస్ జగన్ హయాంలో ఇన్ఫోసెస్, ఆదానీ డెటా సెంటర్, అమేజాన్ వంటి సంస్థలు వచ్చాయి. వారితో ఇలాగే ఒప్పందాలు చేసుకున్నారా? విశాఖలో ఐటీ అభివృద్ధికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే కృషి చేశారు తప్ప, చంద్రబాబు హయాంలో ఒక్కటి కూడా చేయలేదు.

**చింతా గ్రీన్ ఎనర్జీకి 5 పవర్ ప్రాజెక్ట్‌లు**

గత రెండుమూడు నెలల కిందట చింతా గ్రీన్ ఎనర్జీ అనే కంపెనీకి అయిదు చోట్ల పవర్ ప్రాజెక్ట్‌లు మంజూరు చేశారు. ఈ సంస్థలో డైరెక్టర్లు చింతా విశ్వేశ్వరరావు, నట్లూరి గౌరీనాథ్. ఇందులో చింతా విశ్వేశ్వరరావు నవయుగ కంపెనీ అధినేత. పోలవరం ప్రాజెక్ట్‌ను నవయుగకు చంద్రబాబు గతంలో నామినేషన్ పద్దతిలో కేటాయించిన విషయం ప్రజలకు తెలుసు. ఈ చింతా గ్రీన్ ఎనర్జీ ఫిబ్రవరిలో ఢిల్లీలో రిజిస్టర్ అయ్యింది. ఈ కంపెనీకి ఏప్రిల్, మే నెలలోల అయిదు చోట్ల పవర్ ప్రాజెక్ట్‌లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీని వెనుక ఉన్న అవినీతి బాగోతం బయటపెట్టాలి.

**మిట్టల్ సంస్థ చెల్లింపులకు వాయిదాలా?**

అర్సెల్లార్ మిట్టల్ తో సంప్రదింపులు చేసింది వైయస్ జగన్ హయాంలోనే. వారిని ఒప్పించి పరిశ్రమ పెట్టేందుకు రాష్ట్రానికి తీసుకువచ్చారు. దీనిని నారా లోకేష్ వీడియో కాల్ మాట్లాడగానే మిట్టల్ రాష్ట్రానికి వచ్చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. అర్సెల్లార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ప్రమోటర్స్ జాయింట్ వెంచర్‌గా రెండు దశల్లో లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. దానికి రెండువేల ఎకరాల భూమిని ఎకరం రూ. 51 లక్షల చొప్పున ఇచ్చేందుకు అంగీకరించింది. సుమారు 1.72 కోట్ల సామర్థ్యంతో స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఈ సంస్థకూడా దాదాపు రూ.1100 కోట్లతో భూమిని కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే ఆ కంపెనీకి మొదట రూ.450 కోట్లు కట్టించుకుని, మిగిలిన మొత్తాన్ని మూడు వాయిదాల్లో చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. లక్ష కోట్లతో పరిశ్రమ పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థకు కేవలం రూ.1100 కోట్లు ప్రభుత్వానికి భూమి కోసం చెల్లించాల్సి ఉంటే, ఇన్ని వాయిదాలు ఎలా ఇస్తారు? ఇవి కాకుండా పన్నుల్లో అనేక రాయితీలు ఇచ్చారు. దీని వెనుక ఉన్న లాలూచీ ఏమిటీ?

**పవన్ కళ్యాణ్ సన్నిహితుడికి చౌకగా 1200 ఎకరాలు భూమి**

హరిహర వీరమల్లు సినిమా రిలీజ్‌కు ముందు అనేక ఆర్థిక అంశాలు చర్చలోకి వచ్చాయి. టీజీ విశ్వప్రసాద్ అనే వ్యక్తి ఈ సినిమా నిర్మాణ సంస్థకు ఉన్న బనాయిలను తాను చెల్లిస్తానని చెప్పి, ఆ సినిమాను రిలీజ్ చేయించారు. అందుకు గానూ ఈ టీజీ విశ్వప్రసాద్‌కు కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద ఈ మొబిలిటీపార్క్ అభివృద్ధి పేరుతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అనే కంపెనీకి 1200 ఎకరాల భూమిని కేటాయించింది. ఎకరం కోటి రూపాయలు ఉన్న భూమిని కేవలం ఎకరా రూ.15 లక్షలకు కేటాయించారు. ఇది అధికార దుర్వినియోగం కాదా? వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో మదనపల్లి వద్ద హార్సిలీ హిల్స్ వద్ద సినిమా రంగ నిర్మాణానికి నాలుగు ఎకరాలు కేటాయిస్తే, దానిపై ఎల్లో మీడియా, టీడీపీ పెద్ద ఎత్తున విష ప్రచారం చేసింది.

**రియల్ ఎస్టేట్ కంపెనీలకు తక్కువ రేటుకే భూములు**

సత్వా కంపెనీకి, కపిల్ గ్రూప్‌కు 30 ఎకరాలు, ఎఎన్ఎస్ఆర్‌కు 10 ఎకరాలు కేటాయించారు. ఐటీ కంపెనీలకు స్థలం కేటాయించామని చెప్పారు. వరల్డ్ ట్రేట్ సెంటర్స్ విశాఖలో కడతారని ప్రకటించారు. సత్వా అనే కంపెనీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. వేలంలో ఖరీదైన భూములను కొనుగోలు చేసే సామర్థ్యం ఉంది. ఐటీ కంపెనీల పేరుతో వాటికి భూములు కేటాయించి, రాయితీలు ఎలా ఇస్తారు? దేశంలోనే మొట్ట మొదటి సారిగా రియల్ ఎస్టేట్ కంపెనీలకు వ్యాపారాలు చేసుకునేందుకు తక్కువ రేటుకు భూములును ఇస్తున్నారు.